# మాజీ ముఖ్యమంత్రి ని కలిసిన వీఆర్ రామిరెడ్డి



**తాడిపత్రి,మే14.అక్షర టైమ్స్:** తాడిపత్రి మాజీ సమన్వయ కర్త వీఆర్ రామిరెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా వీఆర్ రామిరెడ్డి తన సొంత పనుల నిమిత్తం విదేశాలకు వెళ్లారు. విదేశాల నుండి రాగానే నేరుగా తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి చేరుకొని జగన్మోహన్ రెడ్డికి శాలువ కప్పి గౌరవించారు. తాడిపత్రి ప్రస్తుత పరిస్థితి తో పాటు గ్రామాల్లోని రైతుల పరిస్థితి గురించి ఆరా తీసినట్లు వీఆర్ వర్గం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ తో పాటు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా /శ్రీ సత్యసాయి జిల్లా

# మంత్రి నారా లోకేష్ రాకతో పసుపు మయంగా మారిన బత్తలపల్లి

**- కరువు జిల్లా అనంతపరమే కాకుండా రాష్ట్రమంతా ఆర్డిటి సేవలు కావాలి మంత్రి లోకేష్**

**- ఆర్డిటి సేవలు ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని కోరారు**







ధర్మవరం,మే14.అక్షర టైమ్స్: శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలోని ప్రముఖ ఆర్డీటీ (రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్) ఆసుపత్రిని రాష్ట్ర విద్య, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖామంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఆర్డిటి సేవలు ప్రజలకు ఎంతో సేవ చేసిందని అన్నారు. ఇలాంటి సేవలు జిల్లాకే కాదు రాష్ట్రమంతా ప్రజలకు అందించాలని కోరారు మంత్రి లోకేష్ గారు. ఎనలేని సేవలు ప్రజలకు ఎల్లప్పుడూ ఇలానే అందించాలని కోరారు. సందర్శించనున్న సందర్భంగా ఆర్డిటి ఆసుపత్రి సందర్శనకు రావడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు ఆనందోత్సాలతో కనిపించాయి టిడిపి శ్రేణులు తమ యువ నాయకుడు రాకతో పార్టీ జెండాలు డిజె సాంగ్ లతో బత్తలపల్లి లో పసుపు మయంగా మారింది బత్తలపల్లి నాలుగు రోడ్లు కూడలిలో భారీ ర్యాలీ నిర్వహించారు తెదేపా పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. పరిటాల శ్రీరామ్ జైలు శాఖ మంత్రి సవితమ్మ ఎంపీ పార్థసారథి సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి రాయదుర్గం ఎమ్మెల్యే శ్రీనివాసులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పయ్యావుల కేశవ్ జిల్లా నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేపర్ చోర్ ధర్మేంద్ర ప్రధాన్ ని బర్తరఫ్ చేయాలి

**- నీట్ పరీక్షా లీకేజ్ ఒక వ్యవస్థీకృత కుట్ర**

**- విద్యార్థుల జీవితాలని నాశనం చేసిన ఎన్టీఏ ని రద్దు చేయాలి**

**- నీట్ పేపర్ లీక్ పై సీబీఐతో దర్యాప్తు చేపట్టాలి**

**- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని బార్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ దిష్టిబొమ్మ ని దహనం చేసిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు**

**- ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల**



**అనంతపురం,మే14.అక్షర టైమ్స్:** దేశవ్యాప్తంగా మే 4వ తేదీన జరిగినటువంటి నీట్ ప్రవేశ పరీక్షలలో 20 లక్షలకు పైగా రాశారు ఈరోజు పేపర్ లీకేజ్ జరిగిందని పరీక్షను రద్దు చేయడం జరిగింది. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల ఆధ్వర్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టి బొమ్మని దహనం చేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పేద మధ్య తరగతి విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపడ్డారు దాదాపు 20 లక్షల మంది విద్యార్థులకు పైగా ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల విద్యను పూర్తి చేసుకొని నీట్ ప్రవేశ పరీక్ష ప్రిపేర్ అయ్యి పరీక్ష రాస్తే ఇప్పుడు పరీక్ష పేపర్ లీకేజ్ అయిందని నీటి పరీక్షను రద్దు చేయడం జరిగిందన్నారు. నీటి ప్రవేశ పరీక్షకు విద్యార్థులు అప్లై చేసుకుని చాలా రోజుల నుంచి ప్రిపేర్ అయ్యి వివిధ జిల్లాల నుంచి వివిధ జిల్లాలకు పోయి పరీక్ష రాస్తే ఈరోజు పేపర్ లీకేజ్ అయిందని రద్దు చేశారు విద్యార్థుల సమయాన్ని కేంద్ర ప్రభుత్వం వృధా చేయడమే కాకుండా వాళ్ళ ఆశలను పోయే విధంగా చేసిందని మండిపడ్డారు. గత సంవత్సరం కూడా ఇదే తరహాలో హర్యానా బీహార్ రాష్ట్రాలలో నీట్ పరీక్ష పేపర్ను 30 లక్షల నుంచి 50 లక్షల రూపాయల వరకు అమ్ముకొని లీకేజ్ చేశారని గుర్తు చేశారు మరి ఈ సంవత్సరం కూడా అదే తరహాలోనే డబ్బులకు నీట్ పేపర్ను అమ్ముతున్నారని మండిపడ్డారు. చాలామంది విద్యార్థులు బాగా చదువుకొని నీట్ ప్రవేశ పరీక్షలో సీటు కొట్టాలన్న ఆశతో పరీక్ష రాస్తే కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేపర్ ను లీకేజ్ చేయడం జరిగిందన్నారు. దానివల్ల విద్యార్థుల జీవితాలు తీవ్రంగా నష్టపోతాయని కేంద్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. ఎన్ టి ఏ ఏజెన్సీ ద్వారా నీటి ప్రవేశ పరీక్షను కేంద్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల నుంచి నిర్వహిస్తా ఉంది ఈ కొన్ని సంవత్సరాలలోనే రెండుసార్లు లీకేజ్ కావడం కేంద్ర ప్రభుత్వం నీటి ప్రవేశ పరీక్ష పైన ఎంత శ్రద్ధ చూపిస్తా ఉందొ అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి నీటి ప్రవేశ పరీక్ష లీకేజ్ ఘటన పైన ఇది రెండవసారి జరగడం దీనికి నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా గతంలో ఏ రాష్ట్రాలకు సంబంధించి ఆ రాష్ట్రాలలో నీటి ప్రవేశ పరీక్ష ఏర్పాటు చేసేవారని గుర్తు చేశారు. ఆ సందర్భంలో ఎప్పుడూ కూడా నీట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పేపరు లీకేజ్ జరిగింది లేదన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నీ ప్రవేశ పరీక్షను డబ్బులకు అమ్ముకుంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని కేంద్ర విద్యా శాఖ నిర్లక్ష్యం వల్లనే ఇలా రెండు సంవత్సరాల లో పేపర్ లీకేజ్ కావడం జరిగిందని తెలిపారు .తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎన్ టి ఏ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐజిల్లా అధ్యక్షులు ఓబీలేసు, అజయ్, నవీన్, శివాజీ, చరణ్, బి.సిద్దార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు





**గుంతకల్,మే14.అక్షర టైమ్స్:**-ప్రతినిధి గుమ్మనూరు హరి అనంతపురం జిల్లా గుంతకల్ మండలం కసాపురం గ్రామం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం గురువారము ఉదయం హుండీలు లెక్కింపు చేయగా, 45 రోజులకు గాను ఆలయ హుండీల ద్వారా రూ. 28,13,705-లు మరియు వెండి 400 గ్రాములు, మరియు అన్నదానం హుండీ ద్వారా 50,453 - లు భక్తులు సమర్పించియున్నారు.ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమంలో, ఆలయ కార్యనిర్వాహణధికారి/ ఉప కమీషనరు మేడేపల్లి విజయరాజు , గుంతకల్లు సమూహ దేవాలయాల కార్యనిర్వహణాధికారి మఠం మల్లికార్జున, సహాయ కార్య నిర్వహణధికారి ఓ.వెంకటేశ్వరుడు,ప్రధాన అర్చకులు కె.రాఘవాచార్యులు మరియు సూపరింటెండెంట్ లు వెంకటేశులు, రామ్మోహన్ రావు, ఇతర ఆలయ సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, మండి బజార్ బ్రాంచ్ , పోలీసులు, గ్రామ ప్రజలు , సమక్షంలో వీరభద్ర సేవా సమితి బళ్లారి వారు , జై హనుమాన్ సేవాసమితి , బాలాజీ సేవ ట్రస్ట్ ఈ హుండీ లెక్కింపు చేశారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఆలయ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధర్మవరం చేరుకున్న మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన ఎన్డీఏ శ్రేణులు





**ధర్మవరం,మే14.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలోని ప్రముఖ ఆర్డీటీ (రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్) ఆసుపత్రిని గురువారం సాయంత్రం రాష్ట్ర విద్య, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖామంత్రి నారా లోకేష్ సందర్శించనున్న సందర్భంగా ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు కలిసి మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు. బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆసుపత్రి రాష్ట్రంలోనే గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న సంస్థగా గుర్తింపు పొందిందని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే సంస్థలను ప్రోత్సహించడం, ఆరోగ్య రంగ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, సాంకేతిక రంగాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు, పట్టణ నాయకులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్టపర్తి ఎయిర్‌పోర్టులో నారా లోకేష్‌కు అపూర్వ స్వాగతం

**- పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించిన ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**





**పుట్టపర్తి,మే14.అక్షర టైమ్స్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొనేందుకు పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి నినాదాలతో స్వాగతం పలికారు. పుట్టపర్తి విమానాశ్రయం పరిసరాలు టీడీపీ జెండాలు, బ్యానర్లతో కళకళలాడాయి.మంత్రి లోకేష్ పర్యటన సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, దగ్గుపాటి వెంకటప్రసాద్, అమ్మినేని సురేంద్రబాబు, బండారు శ్రావణి పాల్గొన్నారు.అలాగే జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు.

# రక్షణ యుద్ధ విమానాల తయారీ కేంద్రం రాకపై పరిటాల సునీత హర్షం

**- జిల్లాకే ఇది తలమానికంగా ఉంటుందన్న ఎమ్మెల్యే సునీత**

**- ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపు**

**- కుటుంబంలో శుభకార్యం వలన హాజరు కాలేకపోతున్నట్టు తెలిపిన సునీత**



**అనంతపురం,మే14.అక్షర టైమ్స్:** దేశ రక్షణ రంగంలో అత్యంత కీలకంగా భావిస్తున్న.. 5వ తరం యుద్ధ విమానం ('అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్') తయారీ పరిశ్రమ శ్రీసత్యసాయి జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇది జిల్లాకే తలమానికంగా మారనుందని ఆమె చెప్పారు. ఈ పరిశ్రమకు భూమి పూజ చేసేందుకు శు క్రవారం జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ఆమె ముందస్తుగా స్వాగతం పలికారు. పుట్టపర్తిలో రూ.15వేల కోట్ల పెట్టుబడితో ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు కేంద్ర రక్షణ రంగ సంస్థ డీఆర్డీవో ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం 600 ఎకరాల భూమి కేటాయించిందన్నారు. ఈప్రాజెక్టుకు అనుబంధంగా యూనిట్ల ఏర్పాటు ద్వారా పెట్టుబడులు రానున్నాయన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితోనే సాధ్యమవుతోందన్నారు. శుక్రవారం జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని ఆమె పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తన కుటుంబంలో (హైదరాబాద్) ఒక ముఖ్యమైన శుభకార్యం ఉండటం వలన ఈ కార్యక్రమానికి తాను హాజరుకాలేకపోతున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు. అలాగే మంత్రి నారా లోకేష్ కార్యక్రమంలో కూడా పాల్గొనాల్సి ఉన్నా.. ఈ కార్యక్రమం వలన హాజరు కాలేక పోతున్నానని చెప్పారు.

# బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ ధర్మవరం విద్యార్థి నాయకుల్ని అక్రమ నిర్బంధం ఖండనీయం




**ధర్మవరం,మే14.అక్షర టైమ్స్:** బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు షాకే వినయ్ కుమార్ తో పాటు విద్యార్థి నాయకుల్ని అక్రమ నిర్బంధం చేయడం ఖండనీయమని బీఎస్పీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ ను పోలీసులు నిర్బంధించడం దారుణమని,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బత్తలపల్లి పర్యటన సందర్భంగా ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేయడానికి వెళ్లాలనుకున్నప్పటికీ, ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. శాంతియుతంగా తమ అభిప్రాయాలను తెలియజేయాలనుకున్న విద్యార్థి, యువజన , రాజకీయ నాయకులను అడ్డుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ముఖ్యంగా సాకే వినయ్ కుమార్ ను లక్ష్యంగా చేసుకుని వ్యవహరించడం బాధాకరమన్నారు.ఈ సందర్భంగా సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, "ప్రజాస్వామ్యంలో వినతిపత్రం ఇవ్వడం ప్రతి పౌరుడి హక్కు అని, ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను నిర్బంధాలతో అణచలేరు అని మండిపడ్డారు. పోలీసు శాఖ చట్టబద్ధంగా వ్యవహరించి ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలి" అని అన్నారు.అక్రమంగా నిర్బంధించిన నాయకులను రాత్రి విడుదల చేసినప్పటికీ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.అరెస్టు అయిన వారిలో బీఎస్పీ నాయకులు సాకే వినయ్ కుమార్, నారాయణ స్వామి, విద్యార్థి నాయకులు ఎస్ ఎఫ్ ఐ నామాల నాగార్జున, ఎన్ ఎస్ యు ఐ రాయలచెరువు సురేష్, ఏఐఎస్బి సాకే పోతలయ్య, ఆర్ఎస్ఎఫ్ సాకే హరి, పి ఎస్ మంజుల నరేంద్ర, ఏఐఎస్యూ కనుమ దామోదర్ తదితరులు ఉన్నారు.

## పామిడిలో చెన్నకేశవరెడ్డి నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ప్రముఖులు

- వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి గృహప్రవేశంలో వైసిపి జిల్లా ప్రముఖ నాయకులు






**పామిడి,మే14.అక్షర టైమ్స్:** స్థానిక పామిడి పట్టణంలోని జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి ర పెమ్మక చెన్నకేశవరెడ్డి నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో గురువారం జిల్లా వ్యాప్తంగా ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ తదితర ప్రముఖనాయకులు పాల్గొని ఆయనకు అభివందనాలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, తాడిపత్రి పెద్దారెడ్డి, గుంతకల్ వెంకట్రాంరెడ్డి, గుత్తి మధుసూదన గుప్తా, ఉరవకొండ విశ్వేశ్వర్ రెడ్డి, మహాలక్ష్మి శ్రీనివాసులు, ఏ డి సి సి బ్యాంకు మాజీ చైర్మన్ వీరాంజనేయులు,నైరుతిరెడ్డి మంజునాథ్ రెడ్డి, జానకిరామిరెడ్డి,మురళీమోహన్ రెడ్డి, శోభామధుసూదన్ రెడ్డి, రంగంపేట గోపాల్ రెడ్డి, నారాయణరెడ్డి,ఈశ్వర్ రెడ్డి, రామకృష్ణ నాయక్,పార్వతీశ్వరరెడ్డి, సూరి, మీసాల రామచంద్రయ్య, సర్పంచులు చంద్రశేఖర్ రెడ్డి దామోదర్ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి ముత్యాల రెడ్డి రమణారెడ్డి నాగేశ్వర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వీర, నారాయణస్వామి, సూర్యనారాయణ, రమణారెడ్డి, వెంకటేష్, నరసింహులు, ఆర్ సి వెంకటరామిరెడ్డి,అంజి నాయక్, అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రతినిధులు,తదితర మండలంలోని పాత్రికేయల బృందం,వైసిపి అగ్రనాయకులు కార్యకర్తలు అభిమానులు బంధువులు స్నేహితులు ఇలా వేలాదిమంది పాల్గొని చెన్నకేశవరెడ్డికి ఆయన కుటుంబ సభ్యులకు,అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలిపి పసందైన,మహత్తరమైన విందును ఆరగించారు.

## విద్యార్థుల ప్రతిభకు పట్టం16న ఇన్ఫినిటీ' పురస్కారాల ప్రదానం?

డిఈఓ ప్రసాద్ బాబును ఆహ్వానం పలికిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మరియు ట్రస్ సభ్యులు



**కళ్యాణదుర్గం,మే14.అక్షర టైమ్స్:** సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యారంగంలో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ నెల 16 వ తేదీ శనివారం నాడు భారీ స్థాయిలో 'ప్రతిభా పురస్కారాల' వేడుకను నిర్వహించనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మరియు ట్రస్ట్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. గురువారం ఆయన కార్యాలయంలో డీఈఓను కలిసిన సభ్యులు, ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించి, ఆహ్వాన పత్రికను అందజేశారు.

కార్యక్రమ వివరాలు :

వేదిక :

శ్రీ వాసవి కల్యాణ మండపం

తేదీ: 16వ తేదీ, శనివారం

విశేషం :

విద్యార్థులకు సన్మానం మరియు జ్ఞాపికల ప్రదానం

ప్రోత్సాహమే లక్ష్యం : ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువులో రాణిస్తున్న విద్యార్థులను గుర్తించి,వారికి సరైన గుర్తింపు ఇవ్వడమే మా లక్ష్యం. ఈ పురస్కారాలు వారి భవిష్యత్తుకు చిన్నపాటి ఊతాన్నిస్తాయని నమ్ముతున్నాం, అని పేర్కొన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ చదువుతో పాటు సామాజిక బాధ్యతను గుర్తు చేసే ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని,ట్రస్ట్ సభ్యుల కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు, విద్యావేత్తలు మరియు విద్యార్థి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.

## గుంతకల్ జూనియర్ సివిల్ జడ్జ్ మంజుల బదిలీ న్యాయవాదులు ఘనంగా సన్మానం






**గుంతకల్,మే14.అక్షర టైమ్స్:** -ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్లు పట్టణం ఈరోజు జూనియర్ సివిల్ జడ్జ్ మంజుల నంద్యాల జిల్లా కోయికుంట్ల కోర్టుకు బదిలీ కావడం జరిగింది.ఈ సందర్భంగా జడ్జి మంజుల దంపతులను శాలువాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు.అలాగే గుంతకల్లు లాయర్ బార్ అసోసియేషన్ ఘనశీగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ..జడ్జి మంజుల వీధి నిర్వహణలో ఆమె అందించిన సేవలను గుర్తించి నాయి వాళ్ళందరూ ఘనంగా వీడ్కోలు పలికి సత్కరించారు. ఈ ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బి. జయరాం, సెక్రటరీ బి.రమేశ్ , స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బి. తిమ్మప్ప , వైస్ ప్రెసిడెంట్ వెంకటెసులు ట్రెజరీ చంద్ర శేఖర్, వి.ఎన్.రావు, మస్తాన్ వలి సీనియర్ న్యాయవాదులు సత్యనారాయణ, లక్ష్మీపతి , ఎస్.రజబ్ వలి, భాస్కర్ గౌడ్,సి.చెన్నకేశవులు,పెద్ద తిమ్మారెడ్డి , చిన్న తిమ్మారెడ్డి రెడ్డి,బడే సాబ్, గోపాల్ కృష్ణ , జె.సురేష్,ఎన్. హేమాద్రి ధనుంజయ ఎస్.ఈదూర్ వలి,ఎస్.కృష్ణ రెడ్డి, రవీంద్ర కుమార్,లక్ష్మీనారాయణ,ఎన్.ఎల్ ప్రసాద్, ఎన్.హేమాద్రి , బాబు.పి, తాజుద్దీన్ మొదలగు సుధారాణి , శ్రీనివాసులు, సి.రమేష్, మహేష్, సుధాకర్ మొదలగు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# మద్దెల చెరువులో వ్యవసాయ యాంత్రీకరణ మరియు సూక్ష్మ పోషకాల యాజమాన్యం పై అవగాహన



**తాడిమర్రి,మే14.అక్షర టైమ్స్:** మద్దెల చెరువు గ్రామ రైతు సోదరులకు ప్రకృతి వ్యవసాయం మరియు వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతుల పైన అవగాహన కల్పించరు వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా ట్రాక్టర్ సామాన్లు 40 హార్స్ పవర్ మినీ ట్రాక్టర్స్ సస్యరక్షణ పరికరాలు 40% సబ్సిడీ పైన రైతులు వారి మొబైల్ ఫోన్ నుండి ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా కొనుగోలు చేయడానికి చివరి తేదీ మే నెల 19వ తారీకు వరకు ఉన్నదని తెలియజేయడమైనది ఎస్సీ ఎస్టీ రైతులకు 50% సబ్సిడీతోను మహిళా రైతులకు 50% సబ్సిడీతోను ఈ వ్యవసాయత్రి క్రమ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చారు కావున మండలంలోని రైతు సోదరులు ఈ వ్యవసాయ యాంత్రీకరణ పథకం యొక్క లాభాలను పొందగలరని తెలియజేస్తూ యాంత్రీకరణ పరికరాలను కొనుగోలు చేయుటకు వారి మొబైల్ యాప్ ద్వారా రిజిస్టర్ చేసుకొనుటకు ఎటువంటి సందేహాలు ఉన్నట్లయితే స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించగలరు లేదా మండల వ్యవసాయ అధికారి ని కూడా సంప్రదించవచ్చును, అదేవిధంగా వేరుశనగలో మరియు వరి పంటలో జింకులోప నివారణ కొరకు జింకు మరియు జిప్సం వాడాలని తెలియజేశారు 250 కేజీలు జిప్సం ఒక హెక్టారు వేరుశనగకు 20 కిలోల జింకు సల్ఫేట్ ఒక ఎకరం వరిలో విధిగా వాడాలని తెలియజేశారు అదేవిధంగా గ్రామాల్లో కౌలు రైతులు ఉన్నట్లయితే కౌలు హక్కు పత్రాన్ని పొంది సాగు ఖర్చుకు బ్యాంకు నుండి రుణ సదపాయం పొందవచ్చు కావున భూమి ఉన్న రైతులు కౌలు రైతులకు సహకరించి కౌలు హక్కు చట్టం ద్వారా గౌడ్లు హక్కుదారు పత్రాన్ని పొంది ప్రభుత్వం వారు కల్పించిన సదుపాయాలను కౌలు రైతులకు కూడా పొందవచ్చని తెలియజేశారు. అదేవిధంగా పాడిపంటలు అనేటువంటి ప్రభుత్వ మాసపత్రికను నెలకు 25 రూపాయలు చొప్పున సంవత్సరానికి 300 రూపాయలు చెల్లించినట్లయితే రైతులకు పాడిపంటల పుస్తకాన్ని చందాదారు రూపంలో పొందవచ్చని ఈ పాడి పంటల పుస్తకంలో సాగుకు సంబంధించిన ప్రతి పంట మరియు పసుపు పోషణలో కలిగేటువంటి అన్ని లాభాల గురించి వ్యవసాయంలోని అన్ని మెలకుల గురించి తెలియజేయబడుతుంది రైతుకు ఈ పాడి పంటల పుస్తకము చాలా ప్రయోజన కారిగా ఉంటుంది కాబట్టి రైతు సోదరులు ఈ యొక్క పాడిపంటల చందా కట్టుకొని ప్రతి రైతు కూడా పాడిపంటల మాసిక పత్రికను పొందగలరని తెలియజేయడమైనది. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ప్రతి రైతు పిఎండిఎస్ పద్ధతి ద్వారా పది పదిహేను రకాల విత్తనాలను ఏకకాలంలో ఒకే భూమిలో సాగు చేసినట్లయితే విత్తిన నెల రోజుల నుండి ప్రతినెల ఏదేని ఒక పంట రైతులకు చేతికి వచ్చి నిరంతరం లాభాన్ని చేకూరుస్తుందని తెలియజేశారు పండ్ల తోటలో సాగుదారులు కూడా పండ్ల తోటల సార్ల మధ్య ఈ ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక రైతు సేవ కేంద్రం అధికారిని ప్రవలిక మరియు మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లు వెయ్యరూ..!





**నల్లచెరువు,మే14.అక్షర టైమ్స్:** నల్లచెరువు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి పై స్పీడ్ బ్రేకర్లు.వెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.జాతీయ రహదారిలో నిత్యం రద్దిగా ఉన్న ప్రదేశం లో స్పీడ్ బ్రేకర్లు.తగు సూచికలు లేకపోవడంతో నిత్యం వాహనాలు డీకొని ప్రమాదాలు బారిన పడుతున్నారు. ప్రజలు అటువైపుగా వెళ్ళాలి అంటే ఇబ్బందులు పడుతున్నారు.సంబంధిత అధికారులు ప్రజా సమస్యను పరిష్కారించాలని కోరుకుంటున్నారు

## సాయిబాబా చిత్రపటం అందజేసిన రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు

- మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం



**పుట్టపర్తి,మే14.అక్షర టైమ్స్:** పుట్టపర్తి పర్యటనకు వచ్చిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు పుట్టపర్తి ఎయిర్‌పోర్టులో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రశాంతి నిలయం ఆధ్యాత్మికతకు ప్రతీకగా భావించే సత్యసాయి బాబా చిత్రపటాన్ని మంత్రి లోకేష్‌కు అందజేశారు.మంత్రి పర్యటన సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎయిర్‌పోర్టుకు చేరుకుని స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ వల్లిపి శ్రీనివాసులు మంత్రి లోకేష్‌ను అభినందించారు.

## బుగ్గారం పోలీసులకు నోటీసులు




సమాచార కమీషన్ ముందు హాజరు కావాలని ఆదేశాలు జగిత్యాల జిల్లా బుగ్గారం మండల పోలీస్ అధికారులకు తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ నుండి నోటీసులు జారీ అయ్యాయి. ఈ నెల 16 శనివారం నాడు జగిత్యాలలోని జిల్లా కలెక్టరేట్ లోని ( సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ) కాన్ఫరెన్స్ హాల్ లో జరుగు విచారణకు సమాచార కమీషన్ ముందు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు. గతంలో ప్రముఖ ఆర్టీఐ కార్యకర్త, సీనియర్ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి రెండు వేర్వేరు దరఖాస్తుల ద్వారా పోలీస్ అధికారులను సమాచారం కోరారు. బుగ్గారం, ధర్మపురి సర్కిల్ పోలీస్ అధికారులు సమాచారం ఇవ్వడంలో విఫలం అయ్యారనే ఆరోపణలతో చుక్క గంగారెడ్డి తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ను ఆశ్రయించారు. ఆయన ద్వారా దాఖలైన రెండు వేర్వేరు అప్పీల్ ల కేసులకు ఈ నోటీసులు జారీ చేశారు. వాటికి సంబంధించిన పూర్తి సమాచారం ప్రతులతో సహా హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ అట్టి నోటీసుల్లో పోలీస్ అధికారులను ఆదేశించారు .

## భారత్ పాక్ దేశాల బోర్డర్‌లో ఉన్న ఈ గ్రామం భూలోక స్వర్గం.. రెండు గ్రామాలను కలిపే నది



భారతదేశంలో చూడదగ్గ అందాలతో అలరించే ప్రదేశాలు చాలా ఉన్నాయి. ఈ ప్రదేశాలు మీకు ఒక కలల ప్రపంచంలా అనిపిస్తాయి. మీరు కూడా ఈ వేసవిలో హిల్ స్టేషన్‌కి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే.. ఈ రోజు మేము ఒక భూతల స్వర్గపు ప్రదేశం గురించి కనుగొన్నాము. ఈ ప్రదేశం చాలా అందంగా ఉంటుంది. ఒక్కసారి ఇక్కడకు వెళ్తే.. తిరిగి రావాలని మీకు అనిపించదు. ఆ హిల్ స్టేషన్ భారతదేశం.. పాకిస్తాన్ మధ్య ఉన్న అందమైన గ్రామం భూతల స్వర్గం అని చెప్పవచ్చు. వేసవి సెలవులు మొదలయ్యాయి. పిల్లలను అందమైన ప్రదేశాలకు తీసుకుని వెళ్ళడానికి తల్లిదండ్రులు ఆసక్తిని చూపిస్తారు. అటువంటి పరిస్థితిలో వేసవి సెలవుల్లో చల్లని ప్రదేశానికి వెళ్లాలని ప్లాన్ చేసుకునేవారు మనాలి, సిమ్లా, ముస్సోరీ లేదా నైనిటాల్ వంటి ప్రదేశాలను సందర్శించాలని ఆలోచిస్తూ ఉంటారు. అయితే ఈ ప్రదేశాలు ఇప్పటికె రద్దీగా మారాయి. కనుక ఈ రోజు అందమైన .. తక్కువ రద్దీ ఉన్న స్థలం గురించి తెలుసుకుందాం. అంతే కాదు ఈ ప్రదేశం ఏదైనా విదేశీ హిల్ స్టేషన్ అనిపిస్తుంది. వేసవి సెలవులు మొదలయ్యాయి. పిల్లలను అందమైన ప్రదేశాలకు తీసుకుని వెళ్ళడానికి తల్లిదండ్రులు ఆసక్తిని చూపిస్తారు. అటువంటి పరిస్థితిలో వేసవి సెలవుల్లో చల్లని ప్రదేశానికి వెళ్లాలని ప్లాన్ చేసుకునేవారు మనాలి, సిమ్లా, ముస్సోరీ లేదా నైనిటాల్ వంటి ప్రదేశాలను సందర్శించాలని ఆలోచిస్తూ ఉంటారు. అయితే ఈ ప్రదేశాలు ఇప్పటికె రద్దీగా మారాయి. కనుక ఈ రోజు అందమైన .. తక్కువ రద్దీ ఉన్న స్థలం గురించి తెలుసుకుందాం. అంతే కాదు ఈ ప్రదేశం ఏదైనా విదేశీ హిల్ స్టేషన్ అనిపిస్తుంది.

1 / 8

ఈ హిల్ స్టేషన్ భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న కరణ్ లోయ. ఇది జమ్మూ కాశ్మీర్‌లో భారతదేశం.. పాకిస్తాన్ మధ్య నియంత్రణ రేఖకు చాలా దగ్గరగా ఉన్న చాలా అందమైన, ప్రశాంతమైన గ్రామం. కనుక ఈ రోజు ఆ అందమైన హిల్ స్టేషన్ గురించి.. ఇక్కడికి ఎలా చేరుకోవచ్చు, ఏమి చూడవచ్చు? ఇది ఎందుకు అంత ప్రత్యేకమైనది అనే విషయాల గురించి తెలుసుకుందాం?

ఈ హిల్ స్టేషన్ భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న కరణ్ లోయ. ఇది జమ్మూ కాశ్మీర్‌లో భారతదేశం.. పాకిస్తాన్ మధ్య నియంత్రణ రేఖకు చాలా దగ్గరగా ఉన్న చాలా అందమైన, ప్రశాంతమైన గ్రామం. కనుక ఈ రోజు ఆ అందమైన హిల్ స్టేషన్ గురించి.. ఇక్కడికి ఎలా చేరుకోవచ్చు, ఏమి చూడవచ్చు? ఇది ఎందుకు అంత ప్రత్యేకమైనది అనే విషయాల గురించి తెలుసుకుందాం?

2 / 8

జమ్మూ కాశ్మీర్‌లోని కుపర్వారాలో ఉన్న ఈ గ్రామం ఇటీవల పర్యాటక రంగం కోసం తెరవబడింది. ఇక్కడకు వచ్చిన పర్యాటకులు అందమైన ప్రకృతిని ఎంజాయ్ చేస్తున్నారు. ఈ కరణ్ గ్రామం గురించి మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఈ గ్రామానికి ఒక వైపు భారతదేశం, మరోవైపు పాకిస్తాన్ ఉన్నాయి. రెండు వైపులా ఒకే నది ప్రవహిస్తుంది. కొన్ని సంవత్సరాల క్రితం వరకు.. రెండు వైపులా ఉన్న ప్రజలు ఒకరినొకరు చూసుకునేవారు. కొంచెం కొంచెం సంభాషణ కూడా చేసుకునేవారు జమ్మూ కాశ్మీర్‌లోని కుపర్వారాలో ఉన్న ఈ గ్రామం ఇటీవల పర్యాటక రంగం కోసం తెరవబడింది. ఇక్కడకు వచ్చిన పర్యాటకులు అందమైన ప్రకృతిని ఎంజాయ్ చేస్తున్నారు. ఈ కరణ్ గ్రామం గురించి మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఈ గ్రామానికి ఒక వైపు భారతదేశం, మరోవైపు పాకిస్తాన్ ఉన్నాయి. రెండు వైపులా ఒకే నది ప్రవహిస్తుంది. కొన్ని సంవత్సరాల క్రితం వరకు.. రెండు వైపులా ఉన్న ప్రజలు ఒకరినొకరు చూసుకునేవారు. కొంచెం కొంచెం సంభాషణ కూడా చేసుకునేవారు

3 / 8

భద్రతా కారణాల దృష్ట్యా ఇప్పుడు ఈ గ్రామాల మధ్య కొన్ని పరిమితమైన కండిషన్స్ అమలులో ఉన్నాయి. అయితే స్థానిక ప్రజలు ఇప్పటికీ ఆ పాత సోదరభావాన్ని గుర్తుంచుకుంటారు. కరోన్ లోయ అందాలకు కూడా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రదేశం సహజ సౌందర్యం చాలా అద్భుతంగా ఉంటుంది. ఇక్కడకు ఒకసారి వచ్చిన వారు జీవితాంతం ఈ జ్ఞాపకాలను తమ హృదయంలో ఉంచుకుంటారు. భద్రతా కారణాల దృష్ట్యా ఇప్పుడు ఈ గ్రామాల మధ్య కొన్ని పరిమితమైన కండిషన్స్ అమలులో ఉన్నాయి. అయితే స్థానిక ప్రజలు ఇప్పటికీ ఆ పాత సోదరభావాన్ని గుర్తుంచుకుంటారు. కరోన్ లోయ అందాలకు కూడా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రదేశం సహజ సౌందర్యం చాలా అద్భుతంగా ఉంటుంది. ఇక్కడకు ఒకసారి వచ్చిన వారు జీవితాంతం ఈ జ్ఞాపకాలను తమ హృదయంలో ఉంచుకుంటారు.

4 / 8

భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న ఈ కొండ ప్రాంతం స్వర్గంలా అందంగా కనిపిస్తుంది. పర్వతాలు, పచ్చదనం, నదులు, చాలా ప్రశాంతత ఉన్న చోట. కరణ్ వ్యాలీకి సంబంధించిన అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఇక్కడ జనసమూహం లేదా హారన్ల శబ్దం ఉండదు. పక్షుల కిలకిలరావాలు, ప్రవహించే నది గర్జన శబ్దం, పచ్చని పర్వతాల నీడ మాత్రమే మీకు లభిస్తుంది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న ఈ కొండ ప్రాంతం స్వర్గంలా అందంగా కనిపిస్తుంది. పర్వతాలు, పచ్చదనం, నదులు, చాలా ప్రశాంతత ఉన్న చోట. కరణ్ వ్యాలీకి సంబంధించిన అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఇక్కడ జనసమూహం లేదా హారన్ల శబ్దం ఉండదు. పక్షుల కిలకిలరావాలు, ప్రవహించే నది గర్జన శబ్దం, పచ్చని పర్వతాల నీడ మాత్రమే మీకు లభిస్తుంది.

5 / 8

ఇక్కడి లోయలు చాలా పచ్చగా, విశాలంగా ఉన్నాయి. మీరు సినిమా సెట్ మీద నిలబడి ఉన్నట్లు అనిపిస్తుంది. ఇక్కడ సాంప్రదాయ చెక్క ఇళ్ళు, పొలాల్లో పనిచేసే వ్యక్తులు, ఎత్తైన పర్వతాలను చూస్తారు. ఇక్కడి లోయలు చాలా పచ్చగా, విశాలంగా ఉన్నాయి. మీరు సినిమా సెట్ మీద నిలబడి ఉన్నట్లు అనిపిస్తుంది. ఇక్కడ సాంప్రదాయ చెక్క ఇళ్ళు, పొలాల్లో పనిచేసే వ్యక్తులు, ఎత్తైన పర్వతాలను చూస్తారు.

6 / 8

ఈ లోయ గుండా కిషన్ గంగా నది ప్రవహిస్తుంది. ఇది ఈ ప్రాంత అందాన్ని మరింత పెంచుతుంది. నదిలోని స్వచ్ఛమైన,చల్లని నీరు స్ఫటిక నీలం రంగులో కనిపిస్తుంది.